# లోకహితం

LOKA HITHAM (Monthly) ● Septebmer 2020 ● Vol. 12 ● Issue : 2

సెప్టెంబర్ - 2020 ● సంపుటి : 12 ● సంచిక : 2 ● 8 పుటలు ● వెల : 5.00 సామాజిక సాంస్కృతిక మాసపత్రిక


## చైనాకి దీటుగా బదులిచ్చిన భారత్






58 ఏళ్ల క్రితం చైనా ఆక్రమించుకున్న భూభాగాలను ఒక్కొక్కటిగా భారత్ తిరిగి స్వాధీనం చేసుకుంటోంది. 1962 యుద్ధం తరువాత లఢఖ్ ప్రాంతంలోని ఫింగర్ 4 తో సహా మరో నాలుగు ప్రదేశాలను భారత్ తిరిగి తన ఆధీనంలోకి తెచ్చుకుంది. రక్షణ రేఖ వెంబడి చైనా ఆక్రమణలో ఉన్న కీలక ప్రాంతమైన పుర్చుఖ్‌లోకి చొచ్చుకు పోయిన భారత్ దళాలు అక్కడి స్థావరాలను ఆధీనంలోకి తీసుకున్నాయి. యుద్ధపరంగా ఇది ఇరు దేశాలకు ఎంతో కీలకమైన ప్రాంతం. భారత్‌కు చెందిన ఈ ప్రాంతం అనేక ఏళ్లుగా చైనా ఆక్రమణలో ఉంది. తాజాగా ఈ మధ్య కాలంలో ఇరు దేశాల సైనికుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెల్లకొన్న సమయంలోనే ఈ ప్రాంతాన్ని భారత్ స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది. స్వాధీనం చేసుకున్న ప్రాంతంలో సైనిక్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేసిన ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ దళాలు చైనాకు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ కదలికలపై నిఘా ఉంచాయి.

పుర్చుఖ్ ప్రాంతంతో పాటు తూర్పు లడఖ్ లోని పాంగంగ్ సరస్సు తీర ప్రాంతమైన ఘుషుల్ సెక్టారులోని కొన్ని కీలక ప్రాంతాలను కూడా భారత్ సైన్యం తిరిగి స్వాధీనం చేసుకుంది. దీనితో చొరబాట్ల ద్వారా భూ అక్రమణకు పాల్పడి, తన భూబాగాన్ని విస్తరించుకోవాలనుకున్న చైనా కపట వ్యూహాలకు భారత్ అడ్డుకట్టవేసింది.

తూర్పు లద్దాక్‌లో భారత్ –చైనాల మధ్య తాజా ఉద్రిక్తతలకు కేంద్ర బిందువుగా ఉన్న

తరువాయి 3వ పేజీలో....

## కరోనా బాధితులకు అండగా నిలచిన మహిళలు

కరోనా వైరస్ ఒక ఆరోగ్యపరంగానే కాకుండా ఆర్థికంగా, మానసికంగా కూడా ప్రజలను చాలా ఇబ్బందులు పెట్టింది. కరోనా నేపథ్యంలో విధించిన లాక్‌డౌన్ సమయంలో నానా అవస్థలు పడ్డారు. మరీ ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితుల నుంచి గట్టెక్కడానికి ఏం చేయాలో తోచక చాలామంది



స్త్రీలు మానసికంగా కుంగిపోయారు. "సేవా భారతి మహిళా విభాగం" ముందుకు వచ్చి నిస్సహాయులైన ఇలాంటి మహిళలకు సహాయ సహకారాలు అందించడంతో పాటు, వారికి నిత్యావసర సరుకులు, పీపీఈ కిట్లు అందించడం, కోవిడ్19 రోగులకు హెల్ప్ లైన్ ద్వారా పరిష్కారం చూపడం వంటి అవిశ్రాంత సేవా కార్యక్రమాలు నిర్వహించింది.

ఆగ్రాలో సోను అనే 11 ఏండ్ల పిల్లవాడు క్షయ వ్యాధితో బాధపడుతున్నాడు. అతను ఆరెండ్ల చెల్లితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఆహారం కోసం అడుక్కుంటున్నాడు. . ఇది గమనించిన ఆగ్రా సేవా భారతి మాతృ మండలి సభ్యురాలు రీనా, కిషోర్ వికాస్ కేంద్ర సభ్యులతో కలిసి ఆ పిల్లలకి

తరువాయి 3వ పేజీలో....

కరోనా కష్టకాలంలో బాధితులను ఆదుకునేందుకు వివిధ సేవాకార్యక్రమాలు జరిగాయి. ఇందులో సమాజానికి చెందిన అందరూ పాల్గొన్నారు. తమవంతు సహకారం అందించారు. ఈ సేవా కార్యక్రమ వివరాలను, స్ఫూర్తిని అందరికీ అందించాలని 'లోకహితం' భావిస్తోంది. అందుకోసం కోవిడ్ సేవాకార్యక్రమాలు అంశంగా దీపావళి (నవంబర్ 14) ప్రత్యేక సంచిక ప్రచురించాలని తలపెట్టింది. కాబట్టి మీమీ ప్రదేశాలు, ప్రాంతాల్లో జరిగిన కోవిడ్ సేవాకార్యక్రమాల వివరాలను మాకు పంపండి. మీరు పంపే వార్తలు, వివరాలు 2 పేజీలకు మించకుండా ఉండాలి. వార్తలతోపాటు ఫోటోలు కూడా జత చేయండి. ఫోటోల వెనుక ఆ ఫోటోకు సంబంధించిన వివరాలు వ్రాయడం మరచిపోకండి. ఈ వార్తలను నవంబర్, 11 లోగా lokahitham@gmail.com అనే అడ్రస్సుకు మెయిల్ చేయండి


లోకహితం
www.lokahitam.net



కలియుగాబ్ది 5121
శ్రీ శార్వరి నామ సంవత్సరం, భాద్రపద మాసం

## ప్రముఖుల మాట



1962 తరువాత భారత-చైనాల మధ్య ఇప్పుడే ఇంత ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. రెండు దేశాల మధ్య శాంతి నెలకొనాలంటే అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించడమే మార్గమని చైనాకు చెప్పాం.

– జైశంకర్, భారత విదేశాంగ మంత్రి



వలస వచ్చిన హిందువులు ఏ దేశంలోనూ హింసకు పాల్పడటంలేదు. ఎప్పుడూ తీవ్రవాదులుగా మారలేదు. పైగా వాళ్ళు అనేక దేశాల్లో వివక్షకు గురయ్యారు. అయినా ప్రపంచ మీడియా హిందువులను కించపరుస్తూనే ఉంది. ఎందుకని?

– డేవిడ్ ఫ్రాలీ, పద్మభూషణ్ పురస్కార గ్రహీత



అమీర్ ఖాన్ వంటివారు తమ సినిమాల ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించారు. అయినా హిందూ దేవీదేవతలను కించపరుస్తూ సినిమాలు తీస్తున్నారు. వీళ్ళు పాకిస్థాన్, బంగ్లాదేశ్ లేదా ఏదైనా ముస్లిం దేశంలో ఇస్లాం గురించి సినిమా తీయగలరా? వీరిని ఇంతగా సహిస్తున్న భారత్‌లో మాత్రం 'అసహిష్ణుత' పెరిగిపోతోందంటూ ప్రచారం చేస్తున్నారు.

– తస్లీమా నస్రీన్, బంగ్లాదేశ్ రచయిత్రి

## అమరవాణి

షట్ దోషా పురుషే నేహ
హాతవ్యా భూతి మిచ్ఛతా
నిద్రా తంద్రా భయం క్రోధం
ఆలస్యం దీర్ఘసూత్రతా

**భావం :** బాగుపడదలచిన మానవుడు అతినిద్ర, బద్ధకం, భయం, కోపం, పని పూర్తిచేయకుండా నాన్చడం అనే ఆరు దోషాలను విడిచిపెట్టాలి.

# జాతీయ కార్మిక దినోత్సవం



విశ్వకర్మ ఉన్నత స్థాయికి చెందిన శిల్ప శాస్త్రజ్ఞుడు. తొలి ఇంజనీరు. సహజ జీవనానికి సంబంధించిన వివిధ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, తన అసామాన్య ప్రతిభతో అనేక రకాల పరికరాలను, యంత్రాలను రూపొందించాడు. విశ్వకర్మ తమ పూర్వీకుడు అయినందుకు భారతీయులంతా గర్వించాలి. విశ్వకర్మ రూపొందించిన పనిముట్లతో స్వీయ నిర్వహణతో సాగిన వృత్తులతో కూడిన ఆర్థిక వ్యవస్థ విలసిల్లింది. ప్రతి కుటుంబం తమదైన వృత్తి పరిశ్రమను నిర్వహించేది. వ్యవస్థీకృతమైన కుటుంబ పరిశ్రమల పరంపర విశ్వకర్మ నుంచే మొదలయ్యింది.

శ్రమకు సాధన తోడై, సమర్పణ భావం కూడా ఉంటే సమాజంలో సంపదలు వెల్లువెత్తుతాయి. శ్రమవలన సంపద సమకూరుతుంది. శ్రమయే యజ్ఞం. మన దేశ సంపూర్ణ వికాస సాధనలో పనిచేస్తున్న వారంతా విశ్వకర్మను స్మరించడం, అనుసరించడం అవసరం.

విశ్వకర్మ జయంతిని "జాతీయ కార్మిక దినోత్సవం"గా భారతీయ మజ్దూర్ సంఘ్ జరుపుతోంది. జాతీయాభ్యుదయానికి బహుముఖ కృషి అవసరం. సంకల్పం, త్యాగ, తపః, బలిదానాల పునాదిపై కార్మికోద్యమాలను నిర్మించే ప్రయత్నం చేస్తోంది. ఈ గుణాలకు ప్రతిరూపమైన భగవాన్ విశ్వకర్మను ఆదర్శంగా భావిస్తోంది. విశ్వకర్మ జయంతి అయిన సెప్టెంబరు 17న దేశమంతా కార్మిక దినోత్సవం జరుపుకుంటారు. ○

## స్ఫూర్తి — నిస్వార్థ సేవలోనే భగవంతుడున్నాడు



ఒకసారి స్వామి వివేకానంద దగ్గరకు ఒక భక్తుడు వచ్చి 'స్వామీజీ, భగవంతుని దర్శనం కోసం నేను నిత్యం ధ్యానం చేస్తున్నాను. నా గది కిటికీలు, తలుపులు వేసుకుని ఏకాగ్రంగా ధ్యానం చేస్తున్నాను. నాకు ఎప్పటికీ దైవదర్శనం అవుతుంది' అని అడిగాడు. అందుకు స్వామి వివేకానంద 'దేవుడిని చూడాలనుకుంటే కేవలం ధ్యానం మాత్రమే సరిపోదు. బయటకు వచ్చి మొక్కలను, పూసిన పూలను, కాచిన పండ్లను చూడు. వాటిలో దేవుడు కనిపిస్తాడు. పక్షుల పాటలు విను. అక్కడా దేవుడున్నాడు.

దేవుడిని ఇంకా బాగా చూడాలనుకుంటే పేదలు, అసహాయులకు సేవ చెయ్యి, సహాయం అందించు. వాళ్ళు చూపే కృతజ్ఞతలో దేవుడు కనిపిస్తాడు. చదువులేనివాళ్ళకు చదువు చెప్పు. ఇవన్నీ నిస్వార్థంగా, ఏది ఆశించకుండా చెయ్యి. అప్పుడు నీకు కలిగే ఆత్మ సంతృప్తిలో, ఆనందంలో దేవుడు తప్పక కనిపిస్తాడు' అని బోధించారు. ○

## హితవచనం — స్వేచ్ఛ



ప్రపంచ చరిత్రలో, హిందూ ధర్మం మాత్రమే మానవ మనస్సుకి సంపూర్ణ స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని ఇచ్చింది, దానికి తన శక్తుల మీద పూర్తి ఆత్మవిశ్వాసం ఉంది. హిందూ ధర్మం అంటే స్వేచ్ఛ, ముఖ్యంగా భగవంతుని గురించి ఆలోచించడంలో పూర్తి స్వేచ్ఛ. ఎందుకంటే ప్రతి జీవిలో ఉన్న ఆత్మ భగవంతుని అంశ అని హిందుత్వం మాత్రమే చెపుతోంది. ఆ భగవంతుని ఇచ్ఛ ప్రకారమే ఈ ప్రపంచ కార్యకలాపాలు సాగుతున్నాయి. ఈ విషయాన్ని గ్రహించినది కాబట్టే హిందూధర్మంలో ఈ విశాలత్వం, స్వేచ్ఛ వచ్చాయి.

–డా. సర్వేపల్లి రాధాకృష్ణన్

**చైనాకి దీటుగా... మొదటి పేజీ తరువాయి..**

పాంగాంగ్ సరస్సు వద్ద భారత్ సైన్యాన్ని కట్టుదిట్టం చేసింది. ఆగస్టు 29న ఈ సరస్సు దక్షిణ తీరాన్ని చేజిక్కించు కునేందుకు డ్రాగన్ విఫలయత్నం చేసిన నేపథ్యంలో భారత సైన్యం తన వ్యూహాన్ని సమూలంగా మార్చేసింది. లద్దాక్‌లోని 1597 కిలోమీటర్ల పొడవైన వాస్తవాధీన రేఖ వద్ద సరిహద్దు నిర్వహణ మాత్రమే చేపట్టే భారత్ ఇప్పుడు "సరిహద్దు రక్షణ" కూడా పూనుకుంది. ఇందుకు అనుగుణంగా సైన్యం వివిధ విభాగాలతో మిశ్రమ దళాలను అక్కడ మోహరించింది. మరోవైపు ఉత్తర తీరంలోని కీలకమైన ఫింగర్ -4 పర్వతాల చైనా కబ్జాలో ఉన్నాయి. అయితే ఈ ఫింగర్ ప్రాంతం లోనూ ఇతర పర్వత శిఖరాలను ఆకస్మికంగా ఆధీనంలోకి తెచ్చుకోవడం ద్వారా డ్రాగన్ భారత్ ఒత్తిడి పెంచింది.

గార్డింగ్ ఇండియా నివేదిక ప్రకారం భారతదేశ రహస్య స్పెషల్ ఫ్రాంటిరియర్ ఫోర్స్ (ఎస్ఎఫ్ఎఫ్) ముందుగానే డ్రాగన్ కుట్రను పసిగట్టి భారత సైన్యాన్ని సరిహద్దుల్లో మోహరించేలా చర్యలు తీసుకుంది. ఈ మేరకు పాంగాంగ్ సరస్సు దక్షిణ ఒడ్డున ఉన్న టకుంగ్ పరిసరాల్లో చైనా బలగాలతో సంబంధం లేకుండా భారత సైన్యం భద్రతను కట్టుదిట్టం చేసింది.

యూకే టెలిగ్రాఫ్ లో ఒక నివేదిక ప్రకారం ఆగస్టు 29న దాదాపు 500 మంది చైనా సైన్యం భారత్ భూభాగంలోని చుషల్ గ్రామంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన భారత సైన్యం, చైనా బలగాలను అడ్డుకుని ముందుగానే ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంది.

మరోవైపు నేపాల్ లోని భారత్, చైనా, టిబెట్ సరిహద్దులను కలిపే ట్రై జంక్షన్ ప్రాంతంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నట్టు నిఘా వర్గాల నుండి సమాచారం అందడంతో ఆ ప్రాంతంలో పోలీసు దళం, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లను అత్యంత అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. ఇప్పటికే ఎస్ఎస్బి దళాలను అరుణాచల్ ప్రదేశ్‌లోని భారత్, నేపాల్ సరిహద్దుల్లోకి తరలించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి.

**మరో కుట్రకు పాల్పడుతున్న డ్రాగన్**

భారత్-చైనా మధ్య తూర్పు లద్దాక్ వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతుండగానే ప్రభుత్వం మరో కుతంత్రానికి పాల్పడుతోంది. నేపాల్ భారత్ సరిహద్దుల్లోని గ్రామాల ప్రజలతో భారత వ్యతిరేక ఆందోళనలకు ఆర్థిక సాయం చేస్తోంది. ఈ విషయాన్ని భారత నిఘా సంస్థ గుర్తించింది. నేపాల్ సరిహద్దు గ్రామాలలో, పలు సంస్థలకు 2.5 కోట్ల రూపాయలు పంపిణీ చేసిందని నిఘా సంస్థ తేల్చింది. ఈ కుట్ర వెనక నేపాల్‌లోని చైనా రాయబార కార్యాలయం ఉన్నట్టు గుర్తించింది. ❍

---

**కరోనా బాధితులకు అండగా... మొదటి పేజీ తరువాయి..**

నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ విధంగా ఆగ్రాలోని వివిధ బస్తీల్లో ఉంటున్న అనాథ పిల్లలకి ఆగ్రా సేవాభారతి మాతృమండలి అండగా నిలిచింది.

పని చేస్తే గాని పొట్ట గడవని చాలా మంది కార్మికుల ఇండ్లల్లో కరోనా వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఆ ఇళ్లల్లోని మహిళలకు నెలసరి అదనపు సమస్యగా మారింది. బయటికి చెప్పుకోలేని ఈ సమస్యలతో చాలామంది మహిళలు కుంగిపోయారు. ఈ సమస్యను గుర్తించిన ఆగ్రా సేవా భారతి సభ్యురాలైన డాక్టర్ రేణుక ఉత్సవ్ మహిళలకు సాయం చేయడానికి సిద్ధమయ్యారు. సానిటరీ నాప్‌కిన్ లు అందజేశారు. సుమారు 127 మారుమూల గ్రామాల్లోని దాదాపు 20,000 పైగా మహిళలకి సానిటరీ నాప్‌కిన్లు అందజేసి వారికి ఆరోగ్యపరమైన అవగాహన కల్పించారు.

సోలాపూర్‌లో ఒక సంస్థ పేదలకోసం ఏర్పాటు చేసిన అన్న వితరణ కేంద్రం నుంచి మంగీలాల్ అనే ఒక యాచకుడు కూడా భోజనాన్ని రోజూ తీసుకునే వాడు. లాక్‌డౌన్ సమయంలో అతను ఒక ప్లేట్‌కు బదులుగా రెండు ప్లేట్ల భోజనాన్ని తీసుకుంటున్నట్టు చంద్రిక తారు గమనించారు. మంగీలాల్ తన ఆహారాన్ని వీధిలో ఉన్న మరికొందరికీ పంచడానికి చూసి ఆమె ఆశ్చర్య పోయారు. రాష్ట్రీయ సేవా భారతి బోర్డు సంయుక్త కార్యదర్శి కూడా అయిన ఆమె అప్పటి నుంచి ఎంతోమంది నిస్సహాయులకు, వృద్ధులకు సేవాభారతి ఆధ్వర్యంలో భోజనాన్ని అందించే పని చేపట్టారు.

యువతులే కాదు... 82 ఏళ్ల హరిదిని జోషి, 80 ఏళ్ల ప్రకాష్ భానుజా కూడా తమ వంతు సాయంగా మాస్కులు కుట్టి భోపాల్‌లోని వివిధ






సేవా బస్తీల్లో పంపిణీ చేస్తున్నట్టు సేవా భారతి జాతీయ ఉపాధ్యక్షురాలు అమితా జైన్ తెలిపారు.

లాక్‌డౌన్ నిజంగా కష్టకాలం.. కరోనా పాజిటివ్ వచ్చిన వారు ఒంటరిగా ఉంటూ మానసికంగా దిగులు చెందారు. అలాంటి వారి కోసం "సేవాభారతి దూరబాషా అభియాన్" పేరుతో హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. భూపాల్ నగరానికి చెందిన సేవాభారతీ సభ్యురాలు సన్యోజిక, అభా పాండేతో పాటు మరికొంత మంది మహిళలు కలిసి ఈ హెల్ప్ డెస్క్ ను నడిపించారు. కరోనా పాజిటివ్ వచ్చిన వ్యక్తులకు ఫోన్‌చేసి ఆప్యాయంగా మాట్లాడుతూ వారికి మానసికంగా మనోధైర్యాన్ని కల్పించారు. వారి ఫోన్లకు రీఛార్జ్ చేయడం, అవసరమైన మందులు పంపిణీ చేయడంతో పాటు వారికి సలహాలు సూచనలు ఇచ్చారు.

హైదరాబాద్ సేవా భారతి సంయుక్త కార్యదర్శి జయప్రద కూడా 50 మంది బాలికలు, మహిళలతో కలిసి ఒక హెల్ప్ డెస్క్ నిర్వహించారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా కొవిడ్ లక్షణాలున్న వారికి వైద్యుల సహకారంతో సలహా సూచనలు ఇచ్చారు. గర్భిణులను క్షేమంగా ఆస్పత్రికి తీసుకెళ్లడంలో వీరు సహాయ పడ్డారు. కరోనా పాజిటివ్ ఉన్న వారికి మెడికల్ కిట్లను కూడా పంపుతున్నారు.

జమ్మూ కాశ్మీర్‌లోని నాగ్రోటాలో లాక్‌డౌన్ సమయంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కాశ్మీరీ మహిళలకు సేవాభారతి సభ్యురాలు అంజలి మాస్కులు, పిపిఈ కిట్లు, ఇతర దుస్తులు తయారుచేసేపని అప్పగించి ఉపాధి కల్పించారు.

సేవాభారతి మాతృమండలి, కన్వీనర్, సునీతా తారు ఆధ్వర్యంలో "అన్నపూర్ణ స్వయం సహాయత' అనే సమూహాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో మహిళలు ఆహారాన్ని నిత్యావసర వస్తువులు, పోషక పదార్థాలను ప్యాకింగ్‌లు చేసి విక్రయించారు. దీనివల్ల వారికి ఉపాధి చూపడంతోపాటు అనేకమందికి ఆహారం అందించగలిగారు.

ఇలా సేవాభారతి ఆధ్వర్యంలో మహిళలు చేసిన ఈ సేవాకార్యక్రమాలు అనేకమందిలో స్ఫూర్తిని నింపాయి. మహిళలు ఎంతటి మహమ్మారినైనా తమ శక్తితో, ధైర్యంతో, ప్రేమతో ఎదుర్కొనగలరని నిరూపించారు. ❍

## పాఠకులకు విజ్ఞప్తి

**లోకహితం పత్రిక కొనసాగించుటకు swalp.in/loka అని మీ ఫోన్‌లో టైపు చేసి తద్వారా వచ్చిన ఫార్మ్‌లో మీ పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు నమోదు చేసుకోగలరు. లేదా అవే వివరాలను 9398036258 నెంబరుకు ఎస్ఎంఎస్ లేదా వాట్సప్ చేయగలరు. అప్పుడే మీకు లోకహితం అందుతుంది.**

– డా. మన్మోహన్ వైద్య

# రామమందిర నిర్మాణం ఎందుకు?



ఇప్పుడు అయోధ్య రామమందిరాన్ని వ్యతిరేకించినట్లే కొందరు ఒకప్పుడు గుజరాత్‌లో సోమనాథ మందిర పునర్నిర్మాణంపై సందేహాలు, నిరసనలు వ్యక్తంచేశారు. అయితే అప్పటికంటే ఇప్పుడు నిరసన స్వరాలు గట్టిగా వినిపిస్తున్నాయి. కానీ ఎంత గట్టిగా ఉన్నా ఈ నిరసనలు, వ్యతిరేక వాదనలూ సనాతన ఆధ్యాత్మిక సంప్రదాయం పట్ల భారతీయుల విశ్వాసాన్ని ఏమాత్రం తగ్గించలేవు.

కోట్లాదిమంది భారతీయుల విశ్వాసాలు, ఆశయ ఆకాంక్షలకు గుర్తుగా భవ్య రామమందిర నిర్మాణానికి ఆగస్ట్ 5న భూమిపూజ జరిగింది. భారతీయ సాంస్కృతిక చరిత్రలో ఈ సంఘటన సువర్ణధ్యాయంగా నిలిచిపోతుంది. 1951లో సౌరాష్ట్ర(గుజరాత్)లోని సుప్రసిద్ధ సోమనాథ మందిర ప్రారంభోత్సవాన్ని నాటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చేశారు. సోమనాథ మందిర పునర్నిర్మాణం సనాతన భారతీయ చింతన, అస్తిత్వాలకు ప్రతీక అని సర్దార్ పటేల్, కె.ఎం. మున్షీ, మహాత్మా గాంధీ, వి.పి. మీనన్, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహామహులంతా భావించారు.

కానీ నెహ్రూ వంటి వారు మాత్రం ఇది 'హిందుత్వవాదపు పునర్ స్థాపన' (Hindu revivalism) అంటూ వ్యతిరేకించారు. ఆ సందర్భంగా నెహ్రూతో జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు, వాదోపవాదాలను కన్హయ్యలాల్ మున్షీ తన 'pilgrimage to Freedom' అనే పుస్తకంలో పేర్కొన్నారు.

అవి చదివితే ఇప్పుడు రామమందిర నిర్మాణానికి భారతీయ సాంస్కృతిక చరిత్రలో ఎంతటి ప్రాధాన్యత ఉన్నదో అర్ధమవుతుంది. దానిని వ్యతిరేకిస్తున్నవారి ధోరణి కూడా అవగతమవుతుంది.

ఎందుకంటే సోమనాథ మందిరంపైన అనేకసార్లు దాడి చేసిన ముస్లిం దురాక్రమణదారుడైన గజనీ చివరికి దానిని ధ్వంసం చేశాడు. ఆ మందిర పునర్నిర్మాణ సమయంలో కూడా ఇప్పటిమాదిరిగానే భారతీయ సాంస్కృతిక చరిత్రను, విశ్వాసాలను దెబ్బతీసేవిధంగా రాజకీయాలు ఎలా సాగాయో తెలుస్తుంది.

### విశ్వాసాలపై దాడి

దురాక్రమణదారులు కేవలం ఒక దేశంపై దాడి చేసి భూభాగాన్ని మాత్రమే ఆక్రమించరు. ఆ దేశ సంస్కృతి, విశ్వాసాలను కూడా దెబ్బతీయడం ద్వారా అక్కడి ప్రజానీకాన్ని అవమానానికి గురిచేస్తారు. అయోధ్యలో మసీదుగా చెపుతున్నది అసలు మసీదేనా? అది ప్రార్ధనలు చేసుకునేందుకే కట్టరా? అంటే లేదు. బాబర్ ఆదేశాల మేరకు అయోధ్యాపై దాడిచేసిన సేనాధిపతి మీర్ బాకీ అక్కడ నమాజు చేసుకోవాలని నిజంగా అనుకుని ఉంటే అక్కడ ఉన్న విశాలమైన ఖాళీ స్థలంలో ఎక్కడైనా పెద్ద మసీదు కట్టించుకుని ఉండవచ్చును. పైగా బలవంతంగా ఆక్రమించుకున్న స్థలం లేదా భవనంలో చేసే నమాజును అల్లా అంగీకరించడని ముస్లిం మతపెద్దలు సుప్రీం కోర్ట్ లోనే స్పష్టంగా ఒప్పుకున్నారు. కాబట్టి రామమందిరాన్ని ధ్వంసం చేసి మీర్ బాకీ అక్కడ కట్టడాన్ని నిర్మించడానికి కారణం నమాజు కోసం కానేకాదు. అలాగే ఆ కట్టడానికి ఇస్లాం సూత్రాల ప్రకారం ఎలాంటి గుర్తింపు ఉండదు కూడా. అయినా ఆ కట్టడం ఎందుకు కట్టాడు? ఎందుకంటే భారతీయ విశ్వాసాలు, అస్తిత్వం, గౌరవాలను దెబ్బకొట్టడం అతని లక్ష్యం.

### కె. ఎం. మున్షీ ఇలా వ్రాసారు

“1922లో నేను ఆ ధ్వంసమైన మందిరాన్ని చూడటానికి వెళ్ళాను....అపవిత్రమై, శిధిలమైన స్థితిలో కూడా ఆ మందిరం దృఢంగా నిలచి ఉంది. జరిగిన అవమానాన్ని మరచిపోరాదని చెపుతున్నట్లుగా ఉంది... కూలిన స్తంభాలు, చెల్లాచెదురుగా పడిఉన్న రాళ్ళను చూసినప్పుడు నాలో అవమాన జ్వాలలు ఎంతలా ఉవ్వెత్తున లేచాయో చెప్పలేను.”

సాంస్కృతిక వారసత్వం, సంపద అంటే కేవలం కట్టడాలు, భవనాలు మాత్రమే కాదు. సమాజాన్ని ఒకటిగా ఉంచే విలువలు, సంప్రదాయాలు, ఆచారాలు కూడా. అవి సమాజానికి శక్తిని, ప్రేరణను కలిగిస్తాయి.

కె.ఎం. మున్షీ ఇలా వ్రాసారు

కెబినెట్ సమావేశం ముగిసిన తరువాత జవహర్ లాల్ నన్ను పిలిచి ఇలా అన్నారు – “సోమనాథ పునర్నిర్మాణం కోసం మీరు చేస్తున్న ప్రయత్నాలు నాకు ఏమాత్రం నచ్చడం లేదు. ఇది హిందుత్వవాదపు పునర్ స్థాపనమే (Hindu revivalism). ఇంటికి వెళ్ళిన తరువాత ఈ విషయంలో వివరంగా సమాధానం ఇస్తానని నేను ఆయనకు సమాధానమిచ్చాను.”

కె.ఎం. మున్షీ ఇలా వ్రాసారు

“నిన్న మీరు ‘హిందుత్వవాద పునర్ స్థాపన’ (Hindu revivalism) గురించి అన్నారు. మీ ఆలోచనలు ఏమిటో నాకు తెలుసు. నేను వాటిని గౌరవిస్తాను. .... గతం పట్ల నాకు ఉన్న విశ్వాసమే వర్తమానంలో నేను పనిచేసేందుకు శక్తిని ఇస్తుంది. భగవద్గీతను నా నుంచి దూరం చేసే ‘స్వేచ్ఛ’ వల్ల ఉపయోగం లేదు. అలాగే లక్షలాది మంది ప్రజానీకాన్ని వారి విశ్వాసం నుంచి, దేవాలయాల నుంచి దూరం చేస్తే అది మన జీవన వ్యవస్థనే నాశనం చేస్తుంది.”

“...సోమనాథ మందిర నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేస్తున్నప్పుడు నేను రాజేంద్ర ప్రసాద్ (అప్పటి రాష్ట్రపతి)ని ఆ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించాను. అలాగే నా ఆహ్వానం స్వీకరించినట్లైతే ఆ తరువాత ఎట్టి పరిస్థితిలోనూ రద్దు చేసుకోకుండా కార్యక్రమానికి రావాలని కూడా ఆయనతో అన్నారు.

నా అనుమానం నిజమయింది. సోమనాథ మందిర ప్రారంభోత్సవానికి రాజేంద్ర ప్రసాద్ హాజరవుతారని ప్రకటించగానే నెహ్రూ అందుకు తీవ్ర అభ్యంతరం తెలిపారు. కానీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రాజేంద్ర ప్రసాద్ ఆ కార్యక్రమానికి వచ్చారు. కార్యక్రమంలో ఆయన ఇచ్చిన ఉపన్యాసాన్ని ఆ మర్నాడు వార్తా పత్రికలన్నీ ప్రచురించాయి. కానీ రాష్ట్రపతి ప్రసంగాన్ని ప్రభుత్వ విభాగం మాత్రం పట్టించుకోలేదు. అధికారికంగా ఎక్కడా రికార్డ్ చేయలేదు, నమోదు చేయలేదు.”

నెహ్రూతో సహ మరికొంతమంది కూడా సోమనాథ పునర్నిర్మానాన్ని వ్యతిరేకించినా గాంధీజీతోపాటు అనేకమంది జాతీయనాయకులు ఆ కార్యాన్ని పూర్తిగా సమర్ధించారన్నది నిజం. వారి కృషి మూలంగానే మందిర నిర్మాణం పూర్తైంది, లక్షలాదిమంది భక్తులు సోమనాధుని దర్శనం చేసుకుంటున్నారు.

60 ఏళ్లపాటు ఒకే రాజకీయ పార్టీ అధికారంలో ఉండడం, ఈ హిందూ వ్యతిరేక ధోరణిని ప్రభుత్వం పూర్తిగా సమర్ధించడం, మద్దతునివ్వడంతో విద్య, పరిశోధన సంస్థల్లో, మీడియాలో ఈ వైఖరే స్థిరపడింది. అందుకనే రామమందిర నిర్మాణం విషయంలో మీడియాలో, మేధావులలో వ్యక్తమైన వ్యతిరేకత ఎక్కువ బలంగా ఉన్నట్లు కనిపించింది.

క్లుప్తంగా చెప్పాలంటే అయోధ్యలో రామమందిరం కేవలం మరో దేవాలయం కాదు. అది కోట్లాదిమంది భారతీయుల సనాతన విశ్వాసం, గౌరవాలకు ప్రతీక. అందువల్ల ఆ మందిర పునర్నిర్మాణం భారతదేశ సాంస్కృతిక గౌరవ పునర్ స్థాపనే అవుతుంది.

ఈ సాంస్కృతిక గౌరవ పునర్ స్థాపన కార్యం 2020 ఆగస్ట్ 5న ప్రారంభమైంది.

(రచయిత ఆర్ఎస్ఎస్ సహ సర్‌కార్యవాహ)



విశ్లేషణ

– అయాచితుల లక్ష్మణరావు

# దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే జాతీయ విద్యా విధానం

అనేక సంవత్సరాల నుండి ఈ దేశం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కారం చూపడానికి వీలుగా భారత ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020 తీసుకొని వచ్చింది.

2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీఎస్సార్ సుబ్రమణ్యం కమిటీని నియమించింది. 2019 మే లో కస్తూరి రంగన్ కమిటీ నియమించింది. ఈ కమిటీ విస్తృతమైన అధ్యయనం చేసి, అనేకమంది విద్యావేత్తలతో సంప్రదింపులు జరిపిన తర్వాత తమ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. ఈ తుది నివేదిక తయారు చేయడానికి రెండు లక్షలకు పైగా సలహాలు భారతదేశంలోని వివిధ మేధావుల నుండి స్వీకరించింది.

కొత్తగా ప్రతిపాదించిన విధానంలో అనేక నూతన అంశాలను చేర్చారు. వాటిలో ముఖ్యమైన నిర్మాణాత్మకమైన మార్పులు: ప్రస్తుతం ఉన్న టెన్ ప్లస్ టు విధానం స్థానంలో 5+3+3+4 అనే కొత్త విధానం తెచ్చారు. నేడున్న ఇంటర్మీడియట్ కళాశాలలు రాబోయే కాలంలో ఉండవు. వీటిని పాఠశాల విద్యలో కలిపేస్తారు. ఇప్పటి వరకు ఐదేళ్లు దాటిన విద్యార్థులకు మాత్రమే ఒకటవ తరగతిలో ప్రవేశం కల్పిస్తున్నారు. కొత్త విధానంలో మూడేళ్ల పిల్లలకు నర్సరీలో ప్రవేశానికి అనుమతిస్తారు. తొమ్మిది నుండి 12వ తరగతి విద్యార్థులకు సెమిస్టర్ విధానం వర్తిస్తుంది. డిగ్రీ విద్యార్థులు నాలుగేళ్లు చదవాలి. అయితే ఇందులో ఎప్పుడైనా చేరడానికి ఎప్పుడైనా మానేయడానికి అనుమతి లభిస్తుంది. మొదటి ఏడాది తర్వాత సర్టిఫికెట్ కోర్సు, రెండో ఏడాదికి డిప్లొమా, మూడో ఏడాది వారికి బ్యాచులర్స్ డిగ్రీ , నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన వారికి పరిశోధనతో కూడిన డిగ్రీ ప్రదానం చేస్తారు.

విద్యార్థులకు విషయాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఇచ్చారు. కఠినంగా ఉండే ఒక విషయాన్ని ఎంచుకున్న వాళ్లు సులభమైన ఇతర విషయాలు ఎంచుకునే అవకాశమూ ఉంది. సాంప్రదాయ విషయాలతో బాటు, భారతీయ కళలకు ప్రాముఖ్యత లభించింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖను విద్యాశాఖగా మార్చారు.

ఈ నూతన జాతీయ విద్యా విధానంలో విద్యార్థులు ఐదవ తరగతి వరకూ మాతృభాషలోనే చదువుకోవాలి. అలాగే అవసరాన్ని బట్టి ఎనిమిదవ తరగతి వరకు కొనసాగించే వెలుసుబాటు ఇచ్చారు. ఉన్నత స్థాయిలో వైద్యశాస్త్రం , ఇంజనీరింగ్ వంటివి కూడా తెలుగులో అధ్యయనం చేసేందుకు అవకాశం ఇచ్చే విషయం పరిశీలించనున్నారు.

విద్యార్థులు చదివే పాఠ్యాంశాలు కానీ, వాళ్ళు ఆడే ఆటలు కానీ, నేర్చుకునే కళలు కానీ భారతీయత ఆధారంగా రానున్నాయి. ఇక్కడి విద్యార్థులు ఈ దేశ సంస్కృతిని, ఈ దేశ వైభవ స్థితిని గురించి తెలుసుకొని, దానిపట్ల గర్వపడేలా తయారు చేయాలన్నదే ఈ విధాన పత్రం ముఖ్య లక్ష్యంగా తెలుస్తోంది. ఈ విషయాలు సరిగ్గా ప్రతిబింబించాలంటే పాఠ్యపుస్తకాల తయారీలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

పూర్వశిశు (నర్సరీ) విద్యార్థులకు క్రియాకలపాలతో కూడిన విద్యా విధానాన్ని కొనసాగిస్తారు. వీటిలో స్థానిక కథలు, పాటలు, కథల పద్యాలు, శ్లోకాలు, పజిల్స్ , రిడిల్స్ సంబంధించిన గేమ్స్ ఉండనున్నాయి. ఇప్పటికీ మన దేశంలో ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్ , రైన్ రైన్ గో అవే అనేవే నేర్పిస్తూ ఉన్నాం. అభివృద్ధిపరిచే ప్రక్రియ రానుంది. పూర్వ ప్రాథమిక తరగతుల్లో పిల్లలకు పై తరగతులకు కావలసిన సామర్థ్యం కల్పించేలా తయారు చేస్తారు.

ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఐదేళ్లు దాటిన తర్వాత మాత్రమే ప్రవేశం కల్పిస్తున్నారు. దీనితో పేద, దిగువ తరగతి తల్లితండ్రులు తమ పిల్లలను పాఠశాలలో మూడేళ్లకు చేర్చలేకపోవడం ఆ చిన్నారులు చదువులో ముందడుగు వేయలేకపోతున్నారు. ఈ విధానంలో ఆ పిల్లలకు అవకాశం ఇవ్వడం వల్ల వారందరూ ప్రయోజనం పొందనున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివించగల ఆర్థిక స్తోమత ఉన్న పోషకులు అనేక సంవత్సరాలుగా నర్సరీ తరగతుల్లో వారి పిల్లలను చేర్పిస్తున్నారు. దీనితో సమాజంలో రెండు వర్గాలుగా విడిపోయిన తల్లితండ్రులు తమ పిల్లల చదువు విషయంలో భేదభావం అనుభవిస్తున్నారు. ఈ నూతన విద్యా విధానంతో అందరూ ప్రయోజనం పొందనున్నారు. ముఖ్యంగా ఈ వయసు పిల్లలు దాదాపు 85 శాతం మెదడు అభివృద్ధి చెందే దశలో ఉంటారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు అవకాశం ఇవ్వడం నిజంగా ఒక వరం.

(రచయిత విద్యాభారతి దక్షిణమధ్యక్షేత్ర కార్యదర్శి)

# నిర్వాసిత హిందూ కుటుంబాలకు సేవాభారతి ఆపన్న హస్తం



**ఆదిలాబాద్:** భైంసా పట్టణంలో ఇటీవల రెండు వర్గాల మధ్య జరిగిన మతఘర్షణల్లో ఇల్లు కాలిపోయి నివాసం కోల్పోయిన నిర్వాసిత హిందూ కుటుంబాలకు సేవాభారతి ఆపన్న హస్తం అందించింది అందించింది. నిర్వాసితులకు ఇండ్లు కట్టించే కార్యక్రమంలో భాగంగా 24 ఆగస్టున భూమి పూజ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ మాననీయ శ్రీ దేవందర్ జీ, శ్రీ దుర్గారెడ్డి గారు వివిధ సామాజిక, స్వచ్ఛంధ సంఘాల పెద్దలు మరియు సంఘ్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**గతంలో అసలు ఏం జరిగింది?**

జనవరి 12, 2020 తేదీన పట్టణంలోని ఒక ప్రాంతంలో ఒక ముస్లిం సామాజిక వర్గానికి చెందిన యువకుడు ద్విచక్రవాహనంపై వీధుల్లో విచక్షణారహితంగా హంగామా చేస్తుండటంతో స్థానిక యువకులు మందలించారు. ఇదే అదనుగా, ఘర్షణలే లక్ష్యంగా దాదాపు 400-500 మంది హిందువుల ఇళ్లపై ప్రణాళిక బద్ధంగా దాడి చేసినట్లు స్థానికుల ద్వారా తెలిసింది.

హిందూ జనాభా తక్కువగా ఉన్న కొర్బా వీధిలో 18 ఇళ్ళు అగ్నికి ఆహుతయ్యాయి. వీటిలో స్థానిక హిందు వాహిని కార్యకర్త ఇంటిని అల్లరి మూకలు లక్ష్యంగా చేసుకున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులపైనా రాళ్ళ దాడికి పాల్పడ్డారు. ఫైర్ ఇంజన్ వాహనాల పైపులను కోయడంతో పాటు స్థానిక ఇండ్లను సైతం లూటీ చేశారు.



# ప్రకృతి వందన

పర్యావరణం అనే మాట ప్రస్తుతం బాగా వినిపిస్తోంది. అలాగే ప్రతి సవత్సరం పర్యావరణ దినోత్సవం జరపడం కూడా ఆనవాయితీ అయింది. దీనికి కారణం ఏమిటంటే ఇప్పటి వరకు ప్రపంచంలో అనుసరిస్తున్న జీవన శైలి పర్యావరణానికి అనుకూలంగా లేదు. ప్రకృతిని జయించి మనిషి జీవించాలనే ధోరణిలో ఉంది ఆ శైలి. ప్రకృతి మనిషి వాడుకునేందుకే ఉన్నదని, ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనిషికి లేదనే ధోరణి అది. ప్రకృతిపై మనిషికి పూర్తి అధికారం ఉందని భావించి సాగే జీవన శైలి. అలా మనం 200 నుంచి 250 సంవత్సరాలుగా జీవిస్తున్నాం. అలాంటి జీవన శైలివల్ల కలిగే దుష్పరిణామాలు ఇప్పుడు మనకు ఎదురవుతున్నాయి. వాటి భయంకర ఫలితాలు మనం అనుభవిస్తున్నాం. ఇలాగే సాగితే కొంతకాలానికి మనం కూడా మిగలం. అందుకనే ఇప్పుడు మానవులు ఆలోచనలో పడ్డారు. పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అని గ్రహిస్తున్నారు. పర్యావరణ దినోత్సవం పాటిస్తున్నారు. 2000 సంవత్సరాలనాటి, ముఖ్యంగా గత 300 ఏళ్ల నుంచి మరచిపోయిన పద్ధతులను తిరిగి గుర్తుచేసుకుంటున్నారు.

కానీ భారత్‌లో జీవన శైలి, పద్ధతులు పూర్తి భిన్నంగా ఉంటాయి. జీవన సత్యాన్ని మన పూర్వీకులు సంపూర్ణంగా అర్థం చేసుకున్నారు. అందుకనే మనిషి కూడా ప్రకృతిలో భాగమేనని గ్రహించారు. శరీరంలో అనేక అవయవాలు ఉంటాయి. అవి సక్రమంగా పనిచేసినప్పుడే శరీరం బాగుంటుంది. అలాగే ప్రాణమున్నంతవరకే శరీరం పనిచేస్తుంది. ప్రాణం పోతే గుండె కొట్టుకోవడం ఆగిపోతుంది. కొంతసేపటికి మెదడు పనిచేయడం మానేస్తుంది. అలా ఒక్కొక్క అవయవం నిష్క్రియమై చివరికి చనిపోతాము. ఇలా శరీరం వివిధ అంగాలపై ఆధారపడి ఉంటే, ఆ అంగాలు శరీరంలోని ప్రాణం శక్తిపై ఆధారపడి ఉన్నాయి. అదే పద్ధతిలో ప్రకృతికి, మనకు మధ్య సంబంధం ఉంది. మనం ప్రకృతిలో భాగం. ఆ ప్రకృతిని కాపాడుకోవడం మన కర్తవ్యం. మనం జీవించడం కోసం ప్రకృతి నుంచి కొన్ని తీసుకుంటాము. అంతేకాని ప్రకృతి శోషణ చేయం. ఇదే జీవన పద్ధతిని మన పూర్వీకులు అర్థం చేసుకున్నారు, అనుసరించారు. సాయంత్రం చీకటిపడిన తరువాత చెట్లను ముట్టుకోకూడదని, అవి కూడా నిద్ర పోతాయని చెపుతారు. చెట్లకు కూడా ప్రాణం ఉంది. అవి ఈ ప్రకృతిలో భాగం. ప్రకృతిలో

**పరస్పర భావయంతమ్ అని భగవద్గీత చెపుతుంది. దేవతలపట్ల గౌరవభావాన్ని చూపు. అప్పుడు దేవతలు కూడా నీ పట్ల సాదరపూర్వకంగా వ్యవహరిస్తారు. పరస్పర సహకారం, గౌరవభావం వల్ల సృష్టి నడుస్తుంద న్నది మన జీవన శైలి. కానీ పెడమార్గం పట్టి మనం ఆ జీవన శైలిని మరచిపోయాం. అందుకనే ఇప్పుడు పర్యావరణ దినోత్సవమని ఆ జీవన శైలిని గుర్తుచేసుకోవలసి వస్తోంది. ఆ పని చేయవలసిందే. ఈ పని ప్రతి ఇంటిలో జరగాలి. ఈ సంవత్సరం ఆగస్ట్ 30న అలాంటి కార్యక్రమం మనం జరుపుకుంటున్నాం.**

ప్రాణులు ఎలాగో చెట్లు కూడా అలాంటివే. ఆధునిక విజ్ఞానం వ్యాప్తిచెందడానికి వేల సంవత్సరాల పూర్వం నుంచే ఈ జ్ఞానం మనకు ఉంది. రాత్రి వేళల్లో చెట్లను తాకకూడదని మన దేశంలో నిరక్షరాస్యుడైన సామాన్యుడికి కూడా తెలుసు.

జీవితంలో ఏం చేయాలి, ఏం చేయకూడదన్నది మనకు పరంపరాగతంగా తెలుసు. పక్షులకు గింజలు వేయడం, ఆవుకు గడ్డిపెట్టడం, కుక్కలకు ఆహారం వేయడం, క్రిమికీటకాలకు కూడా తినేపదార్థాలు వేయడం, గ్రామంలో ఎవరూ ఆకలితో లేకుండా చూసిన తరువాతనే భోజనం చేయడం వంటివి ప్రతి ఒక్కరూ పాటించేవారు. వీటిని ఐదు రకాల బలులు అనేవారు. వీటిని ఇచ్చిన తరువాతనే గృహస్తు భోజనం చేసేవాడు. ఈ బలి కార్యక్రమంలో ప్రాణి హింస ఎక్కడా లేదు. పైగా ఇంట్లో వండిన పదార్థాలు వివిధ ప్రాణులకు పెట్టాలి. ఈ ప్రాణులన్నింటిని పోషించడం మనిషి కర్తవ్యం. ఎందుకంటే మనిషి వీటన్నిటిపైనా ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. ఈ విషయాన్ని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా మనం జీవిస్తాం. అందుకనే ఇక్కడ నదులను కూడా పూజిస్తారు. చెట్లను పూజిస్తారు. పర్వతాలకు ప్రదక్షిణ నమస్కారాలు చేస్తారు. గోవులను పూజిస్తారు, పాములను కూడా పూజిస్తారు.

విశ్వమంతటా ఒకే చైతన్య శక్తి వ్యాపించి ఉందని గుర్తించి ఈ విశ్వంలోని అన్నీ జీవరాశు లపట్ల ఆత్మీయత, స్నేహం, శ్రద్ధా భావాలను కనబరచడం ఈ జీవన పద్ధతి.

పరస్పర భావయంతమ్ అని భగవద్గీత చెపుతుంది. దేవతలపట్ల గౌరవభావాన్ని చూపు. అప్పుడు దేవతలు కూడా నీ పట్ల సాదరపూర్వకంగా వ్యవహరిస్తారు. పరస్పర సహకారం, గౌరవభావం వల్ల సృష్టి నడుస్తుందన్నది మన జీవన శైలి. కానీ పెడమార్గం పట్టి మనం ఆ జీవన శైలిని మరచిపోయాం. అందుకనే ఇప్పుడు పర్యావరణ దినోత్సవమని ఆ జీవన శైలిని గుర్తుచేసుకోవలసి వస్తోంది. ఆ పని చేయవలసిందే. ఈ పని ప్రతి ఇంటిలో జరగాలి. ఈ సంవత్సరం ఆగస్ట్ 30న అలాంటి కార్యక్రమం మనం జరుపుకుంటున్నాం. కానీ మన దేశంలో నాగపంచమి చేస్తారు, గోవర్ధన పూజ చేస్తారు, తులసీ వివాహం చేస్తారు. ఇవన్నీ చేస్తూ మళ్ళీ మన జీవితాల్లో ఆ సంస్కారాలను తెచ్చుకోవాలి. అప్పుడు యువతరం కూడా ఈ సంస్కారాలను అందిపుచ్చుకుంటారు. మనం ఈ ప్రకృతిలో భాగమని గుర్తిస్తారు, గ్రహిస్తారు. ప్రకృతి నుంచి తీసుకుని, దానిని పరిరక్షించాలి. అంతేకాని ప్రకృతిని జయించాలనుకోకూడదనే భావాలు యువతరంలో కలగాలి. అప్పుడు గత 300-350 ఏళ్లుగా జరిగిన విధ్వంసాన్ని 100-200 ఏళ్లలో సరిచేసుకునేందుకు వీలు కలుగుతుంది. ప్రపంచం సురక్షితంగా ఉంటుంది. మానవజాతి సురక్షితంగా ఉంటుంది. జీవనం సౌందర్యమయమవుతుంది.

ఈ కార్యక్రమం ఏదో వినోదం కోసం చేస్తున్నామని అనుకోకుండా సంపూర్ణ సృష్టిని పరిరక్షించడం కోసం, మన జీవితాలను సౌందర్య వంతంగా చేసుకునేందుకు మనం ఈ కార్యం చేపట్టమనే భావన ఉండాలి. ఈ ప్రకృతి సందేశాన్ని మన జీవితంలోని అనుసరించి, అమలుపరచాలి. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకోవాలని కోరుతూ, ఉత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నా ప్రసంగాన్ని పూర్తిచేస్తున్నాను. ○

## నారీ లోకం...



# కరోనాకు కళ్లెం వేసేందుకే...



**బెంగళూరులోని మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన రూప, 2002లో బ్రిటన్ వెళ్లి అక్కడే పీజీ పూర్తి చేసింది. అనంతరం భర్త వెంకటేశ్‌తో కలిసి అక్కడే 15ఏళ్లపాటు వైద్యురాలిగా ఉంది. ఆ తర్వాత ఇండియా వచ్చేసింది. ఇప్పుడు బెంగుళూరులో సొంత క్లినిక్ ప్రారంభించాలని ఆమె అనుకున్న ఈ సమయంలోనే బ్రిటన్ నుంచి మెయిల్ వచ్చేసరికి తన పెద్ద కుమారుడితో బ్రిటన్ వెళ్లింది.**

కరోనా... ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ పేరే... చైనాలోని వూహాన్ నగరంలో ఊపిరి పోసుకున్న ఈ మహమ్మారి ప్రపంచాన్ని మొత్తం అల్లకల్లోలం చేస్తోంది. కరోనా వైరస్ బ్రిటన్ పీడకలలా పరిణమించింది. ఇప్పటికే ఎందరోమంది ఈవ్యాధి బారిన పడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. మరెందరో మంది మరణించారు. ఇక రోజురోజుకీ కేసుల సంఖ్య పెరుగుతుండడంతో వైద్యులు పనిభారంతో సతమవతుతున్నారు. ఈనేపథ్యంలో అక్కడి ప్రభుత్వం దేశంలో లైసెన్స్ ఉన్న వైద్యులందరి సేవలు వినియోగించుకుంటోంది. ఇందులో భాగంగానే తమను ఆదుకోవాలంటూ బెంగుళూరుకు చెందిన రూపకు కూడా మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేసింది. గతంలో బ్రిటన్‌లో 15 ఏళ్ల పాటు వైద్యురాలిగా పనిచేసిన ఆమెకు యూకే రెసిడెన్స్ పర్మిట్‌తో పాటు జనరల్ ప్రాక్టీషనర్ లైసెన్స్ కూడా ఉంది. మెయిల్ వచ్చిన మరుక్షణమే ఎలాంటి ఆలోచన లేకుండా బ్రిటన్‌కు వెళ్లేందుకు అంగీకరించింది.

బెంగళూరులోని మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన రూప, 2002లో బ్రిటన్ వెళ్లి అక్కడే పీజీ పూర్తి చేసింది. అనంతరం భర్త వెంకటేశ్‌తో కలిసి అక్కడే 15ఏళ్లపాటు వైద్యురాలిగా ఉంది. ఆ తర్వాత ఇండియా వచ్చేసింది. ఇప్పుడు బెంగుళూరులో సొంత క్లినిక్ ప్రారంభించాలని ఆమె అనుకున్న ఈ సమయంలోనే బ్రిటన్ నుంచి మెయిల్ వచ్చేసరికి తన పెద్ద కుమారుడితో బ్రిటన్ వెళ్లింది.

బ్రిటన్‌లో పనిచేసిన అనుభవం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో తనకు చాలా సహాయపడుతోందని అంటుంది రూప. బ్రిటన్‌లో ఆమె స్వైన్ ఫ్లూ రోగులకు స్వయంగా వైద్యం చేశారు. అంతేకాదు ఇరాన్ ఇరాక్ దేశాల మధ్య జరిగిన కెమికల్ యుద్ధంలో గాయపడిన క్షతగాత్రులకు కూడా చికిత్స అందించారు. ఎప్పుడూ సమాజహితం కోసం ఏదైనా ఓ మంచి పని చేయాలన్న ఆలోచన నా మనసులో ఎప్పటి నుంచో ఉంది. అది ఇప్పుడు నెరవేరింది అని అంటోంది రూప... కరోనా ఉగ్రరూపంతో బ్రిటన్ ఇప్పట్లో కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలోనే సెప్టెంబర్ చివరి దాకా అక్కడ వైద్య సేవలు అందించేందుకు సమాయత్త మవుతోంది రూప. అత్యవసర సేవల కోసం వెళ్లనున్న ఆమెకు ప్రత్యేక పాస్ పోర్టు కూడా అందించింది బ్రిటన్ ప్రభుత్వం. అలా సమాజ హితాన్ని కాంక్షించి ఖండాంతరాలను దాటి వైద్యం చేయడానికి ముందుకు వెళ్లింది రూప.

**– లతాకమలం**

# మలేరియా జ్వరానికి తులసి చికిత్స

మలేరియా జ్వరం వర్షాకాలంలో విపరీతంగా వ్యాప్తి చెందుతుంది. దీనికి ఇతర వైద్యులు క్వినైన్ మందుగా వాడటం జరుగుతుంది. దీనివల్ల జ్వరం తగ్గుతుందికానీ తలనొప్పి, వికారం, చెవుడుతో సహా హృదయసంబంధ సమస్యలవంటివి



మిగిలిపోతాయి. తులసి ద్వారా ఎటువంటి కొత్త సమస్యలు రాకుండా ఈ జ్వరాన్ని సులభంగా నివారించవచ్చు.

– 7 మిరియాలు , 7 తులసి ఆకులు కలిపి 3రోజులు తీసుకుంటే మలేరియా జ్వరం నయమవుతుంది.

– మానిపసుపు , పిప్పిళ్ళు , వెల్లుల్లి , జీలకర్ర, శొంఠి, తులసి, నారింజ పిందెలు, వావిలి వ్రేళ్లు, ఆకుపత్రి వీటిని సమాన భాగాలుగా కలిపి పొడి చేసి పూటకు అరతులం చొప్పున ఇస్తే చలిజ్వరాలు తగ్గుతాయి.

– తులసి ఆకులు 60 గ్రా , కొద్దిగా మందార పుష్పదళాలు, కొద్దిగా ఉమ్మెత్త పుష్పదళాలు , మిరియాలు 10 గ్రా , కొద్దిగా నీరువేసి మరిగించి బఠాణి గింజంత పరిమాణంతో మాత్రలు చేసి చలిజ్వరం వస్తుందనే అనుమానం కలిగినప్పుడు




గంట ముందుగా రెండు మాత్రలు తీసుకుంటే అది రాకుండా నివారించవచ్చును.

– ప్రతిరోజు 2 చెంచాల తులసి రసం తీసుకోవడంవల్ల టాబ్లెట్ అవసరం లేకుండా రక్తపోటు 170 నుంచి 130 కి తీసుకొనివచ్చన్నది నా స్వీయ అనుభవం. కేవలం 2 వారాలలోనే ఇలా కొంతకాలం తులసిరసం వాడటం వలన రక్తపోటు సమస్య పూర్తిగా పోతుంది.

**– ఉష పప్పు**

ఈ వార్తలు చదివారా !

సంకలనం - ధర్మపాలుడు

వివిధ పత్రికలలోని వార్తల ఆధారంగా....

# నిబంధనలు అతిక్రమించిన క్రైస్తవ సంస్థల విదేశీ విరాళాల సేకరణ లైసెన్సులు రద్దు

చట్టవిరుద్ధంగా వ్యవహరించిన ఆరు స్వచ్ఛందం సంస్థలపై భారత ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. విదేశీ విరాళాల సేకరణ (సవరణ) చట్టం ప్రకారం ఆ సంస్థలకున్న లైసెన్సులు రద్దు చేసింది. వీటిలో నాలుగు క్రైస్తవ సంస్థలు ఉండటం గమనార్హం. అంతే కాకుండా అమెరికా నుండి విరాళాలు పొందుతున్న మరో రెండు సంస్థలపై నిఘా ఉంచినట్టు కేంద్ర హోంశాఖ ముఖ్య అధికారిని పత్రికలకు చెప్పినదాని ప్రకారం లైసెన్సులు రద్దైన క్రైస్తవ సంస్థల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రెండు సంస్థలు.. ఎక్రియోసోక్యులిస్ నార్త్-వెస్ట్రన్ గాస్నార్ ఎవాంజలికల్ అసోసియేషన్, నార్తరన్ ఎవాంజెలికల్ లూథరన్ చర్చి, మణిపూర్ రాష్ట్రానికి చెందిన ఎవాంజెలికల్ చర్చెస్ అసోసియేషన్, ముంబైకి చెందిన న్యూ లైఫ్ ఫెలోషిప్ అసోసియేషన్ సంస్థలు ఉన్నాయి. న్యూ లైఫ్ ఫెలోషిప్ అసోసియేషన్ లైసెన్సు రద్దు కావడానికి లీగల్ రైట్స్ అబ్సర్వేటరీ సంస్థ చేసిన ఫిర్యాదు అని ఆ సంస్థ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ లో ప్రకటన బట్టి తెలుస్తోంది.

సామాజిక సేవా కార్యక్రమాలు తమ లక్ష్యాలుగా పేర్కొని రిజిస్ట్రేషన్ పొందిన న్యూ లైఫ్ ఫెలోషిప్ సంస్థ, అందుకు విరుద్ధంగా, చట్టవ్యతిరేకంగా 2019 సెప్టెంబర్ 1న ముంబైలో భారీ క్రైస్తవ




ప్రార్థన కూటమి ఏర్పాటు చేసింది. ఆ కూటమికి హాజరైన మహిళలు, పిల్లలకు ప్రార్థనలతో రోగాల నయం చేస్తామంటూ కూటమి నిర్వాహకులు వారిపై కొన్ని ప్రయోగాలు చేశారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్ 1954 ప్రకారం చట్ట వ్యతిరేక చర్యల ద్వారా మూఢనమ్మకాలు ప్రచారం చేసిన ఈ విషయాన్నీ లీగల్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ తమ ఫిర్యాదులో పేర్కొంది.

స్వచ్ఛంద సంస్థలు విదేశీయుల నుండి లేదా విదేశీ సంస్థల నుండి ధనం లేదా వస్తూ రూపంలో విరాళాలు సేకరించాలనుకుంటే ఫారిన్ కంట్రి బ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం హోంశాఖ నుండి లైసెన్సు పొందాలి. గతంలో మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక సంస్థలు ఉల్లంఘనకు పాల్పడుతున్న విషయం హోంశాఖ గుర్తించి, వాటి రిజిస్ట్రేషన్లు రద్దు చేసింది. వాటిలో అత్యధిక సంస్థలు క్రైస్తవ మిషనరీలవే కావడం గమనార్హం. ○

# 5000 మంది ఎస్సీలకు విహెచ్‌పి అర్చక శిక్షణ పూర్తి

సామాజిక సమరసతలో భాగంగా నిమ్నవర్గాలను ధార్మిక జీవనానికి దగ్గర చేసే కృషిలో భాగంగా విశ్వహిందూ పరిషత్ ఒక మహత్తర మైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశవ్యాప్తంగా 5000 మంది ఎస్సీ సామజిక వర్గానికి చెందినవారికి అర్చకత్వంలో శిక్షణనిచ్చింది. ఈ మేరకు విశ్వహిందూ పరిషద్ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ ప్రకటన విడుదల చేశారు.

ఐ.ఏ.ఎన్.ఎస్ వార్తా సంస్థతో మాట్లాడిన శ్రీ వినోద్ బన్సల్.. దేశంలోని దక్షిణాదిలో ఎక్కువ సంఖ్యలో ఎస్సీ సామాజిక వర్గీయులకు అర్చకత్వంలో శిక్షణనిచ్చామని, కేవలం ఒక్క తమిళనాడులోనే ఈ సంఖ్య 2,500 అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తరువాతి స్థానంలో ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా 5000 మంది ఎస్సీ సామజిక వర్గానికి చెందినవారికి అర్చకత్వంలో శిక్షణ నివ్వడంలో తాము విజయం సాధించామని హర్షం వ్యక్తం చేశారు.

ఈ శిక్షణలో వివిధ రకాల ధార్మిక కార్యక్రమాల నిర్వహణ, పూజా విధానాలపై శిక్షణ అందించి, శిక్షణ పూర్తిచేసుకున్న వారికి గుర్తింపు పత్రాలు కూడా జారీ చేసినట్టు వినోద్ బన్సల్ తెలిపారు. వీరందరికీ తిరుమల తిరుపతి దేవస్థానం మరోసారి పరీక్ష నిర్వహించి, తగిన ఉత్తీర్ణత పత్రాలు అందజేస్తుందని అన్నారు. ○

మన సంస్కృతీ, వారసత్వాల విలువలను తెలియచేస్తూ సమాజాన్ని జాగృతం చేసే పనిలో నిమగ్నమై ఉన్న పత్రిక లోకహితం. ఈ పత్రికకు మీతోపాటు ఇతరులను కూడా చందాదారులుగా చేర్చి వారికి కూడా కొంత హితాన్ని తెలియచేయడం మనందరి బాధ్యత. మీరూ ఈ బాధ్యతను పంచుకోండి. కొత్తవారిని చందాదారులుగా చేర్చండి.

**లోకహితం-LOKA HITHAM**

సామాజిక సాంస్కృతిక మాసపత్రిక

విడి ప్రతి రూ.5/-, సం.చందా రూ.50/-
3 సంవత్సరాలకు రూ..100/-

మీ చందా పంపాల్సిన చిరునామా

**సమాచార భారతి**

3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా,
హైదరాబాద్-27. ఫోన్ : 040-27550869

కార్యక్రమాల వార్తలు మరియు ఫోటోలను క్రింది ఇమెయిల్‌కు పంపగలరు.
email: editor@lokahitham.net

**Postal Regd.No.HSE/915/2019-2021** **RNI No.APTEL/2009/29119**
**Publication Date :** 5th of every month - **Posting Date :** 10th & 11th of every month

Printed & Published by **N. Ayush** on behalf of **SAMACHARA BHARATI CULTURAL ASSOCIATION** and Printed at **Om Sai Graphics**, 3-4-709, Narayanaguda, Hyderabad-29. Published at Samachara Bharati, 3-4-852, Kesava Nilayam, Barkatpura, Hyd-27. *Editor :* **K.Kesavanath Ph : 040-27550869**